క్లుప్తంగా

సిమెంట్ బల్లలతో ఇబ్బందులు



కాళీపట్నంలో జాతీయ రహదారికి ఆనుకుని డ్రైయిన్‌పై అమర్చిన సిమెంట్ ప్లేట్లు

మొగల్తూరు: జాతీయ రహదారి ఆనుకుని నిర్మించిన డ్రెయినేజీపై సిమెంట్ ప్లేట్లు అమర్చడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా మురుగు నీరు పారేందుకు డ్రెయినేజీలు నిర్మించారు. డ్రెయినేజీపై సిమెంట్ ప్లేట్లు అమర్చడం కారణంగా రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. జాతీయ రహదారి అధికారులు స్పందించి డ్రెయిన్‌లపై ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

చురుగ్గా గ్రామీణ ఉపాధి పనులు



కేపీ పాలెం నార్త్‌లోని జంగిల్ చానల్‌లో తూడు తొలగిస్తున్న ఉపాధి కూలీలు

మొగల్తూరు: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంట బోదె పనులు చురుగ్గా సాగుతున్నాయి. మొగల్తూరు పంచాయతీలోని నక్కావారిపలెం, ఇంజేటివారిపాలెం, పాలకమ్మచెరువు, కేపీ పాలెం నార్త్, సౌత్‌లోని పంట బోదె పనులు చురుగ్గా సాగుతున్నాయి. గురువారం కేపీ పాలెం నార్త్‌లోని జంగిల్ చానల్‌లో ఇసుక మేటలు వేయడంతో వాటిని తొలగించి, చానల్‌లో నిలిచిపోయిన గుర్రపు డెక్క తొలగించే పనులు గత రెండు రోజులుగా చేపట్టారు. మొగల్తూరు ప్రధాన కాలువ నుండి జంగిల్ చానల్ ద్వారా కేపీ పాలెం లోని భారీ మంచి నీటి చెరువుకు వెళ్లే జంగిల్ ఛానల్‌లో నిలిచిపోయిన మట్టిని, గుర్రపు డెక్కను తొలగించి తాగునీరు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు చేపట్టామని ఏపీఎం వెంకటేశ్వరరావు తెలిపారు.

బయో మైనింగ్‌కు డంపింగ్‌యార్డ్ ప్రాంతం సిద్ధం



డంపింగ్‌యార్డ్ ప్రాంతాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం

నరసాపురం: పట్టణంలో గోదావరి గట్టున డంపింగ్‌యార్డ్ ప్రాంతంలో బయోమైనింగ్ చేయాలని మున్సిపల్ అధికారులు గతంలో నిర్ణయించారు. బయోమైనింగ్ యంత్రాలు నిలపడానికి పనులు ప్రారంభించడానికి ఆ ప్రాంతాన్ని అనువుగా చేసే పనులు గురువారం ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని జేసీబీతో శుభ్రం చేశారు. ఈ పనులను మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు దగ్గర ఉండి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బయోమైనింగ్ ద్వారా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. గోదావరి గట్టున చెత్తను డంప్ చేయకుండా ఎప్పటికప్పుడు బయోమైనింగ్ చేస్తామని తెలిపారు.

సాంబశివరావుకు కలెక్టర్ అభినందనలు



ఉండ్రమట్ల సాంబశివరావును ప్రశంసిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

ఆకివీడు: ధ్యానంపై విద్యార్థుల్లోనూ, ప్రజల్లోనూ అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న ధ్యానరత్న ఉండ్రమట్ల సాంబశివరావును జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అభినందించారు. గురువారం ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సాంబశివరావుతో మాట్లాడుతూ ధ్యానంపై ఎంతో మందికి ఆరోగ్యం కల్పించి, మెరుగుపరచినందుకు ధన్యవాదాలు చెప్పినట్లు సాంబశివరావు విలేకర్లకు తెలిపారు. పలు జిల్లాల్లో విద్యార్థులకు, ప్రజలకు ధ్యానం పట్ల అవగాహన కల్పించడంతో ప్రతి రోజూ ధ్యానం చేస్తున్న వారి సంఖ్య పెరుగుతుందన్నారు.

ప్రత్యేక తరగతుల పరిశీలన

వీరవాసరం: మండలంలోని రాయకుదురు హైస్కూలులో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గురువారం జిల్లా ఉప విద్యాశాఖాధికారి బి.శ్రీరాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హెచ్‌ఎం కానుకొలను శ్రీనివాసరావు విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అలాగే వీరవల్లి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో విద్యార్థులందరికి స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎస్.రాజేష్, ఉపాధ్యాయులు కాయల వీరాస్వామి, యు.వి.సుబ్బరాజు, అంగర వేణు, కేవీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నరసాపురం రూరల్: చామకూరిపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు



పెనుగొండ: తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పెనుగొండ: తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలకు చేపల పులుసు వడ్డిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: మహిళల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని చామకూరిపాలెం గ్రామంలో గురువారం వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణేశ్వరం, లింగబోయినచర్ల, సారవ, తూర్పుతాళ్లు, వేములదీవి ఈస్ట్, వేములదీవి వెస్ట్, బియ్యపుతిప్ప, చామకూరిపాలెం, దర్బరేవు, మర్రితిప్ప, రాజులలంక, పసలదీవి గ్రామాలకు చెందిన 887 గ్రూపులకు చెందిన 8870 మంది సభ్యులకు రూ15.79 కోట్ల నమూనా చెక్కును అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముదునూరి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను మరచిపోకుండా నూరుశాతం అమలు చేసిన ఏకైక నాయకుడు దేశంలో జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రూ25వేల కోట్ల రూపాయలను మాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఒంటరిగా ఓడించే సత్తాలేక కూటముల పేరుతో మరోసారి మోసం చేసేందుకు మీ ముందుకు వస్తున్నారని, ఈ విషయంలో ఓటర్లంతా జాగ్రత్త వహించాలన్నారు. ఈ ప్రభుత్వం వల్ల ఈ కుటుంబంలో లబ్ధి కలిగిందని భావిస్తేనే జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రసాదరాజు కోరారు. నరసాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ ఆసరా నాలుగు విడతల్లో రూ.155 కోట్లను రుణమాఫీ చేశామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, చామకూరిపాలెం సర్పంచ్ బొక్కా రామస్వామి, ఎంపీటీసీ సభ్యుడు మల్లుల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, మహిళా అధ్యక్షురాలు కైల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటికే ప్రభుత్వం..చెంతకే సంక్షేమం

పెనుగొండ: సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వాన్ని ఇంటి వద్దకే చేర్చడంతో పాటు, మహిళలకు ఖాతాల్లోకే సంక్షేమాన్ని అందించి చెంతకు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం తూర్పుపాలెంలో ఆరువేల మంది డ్వాక్రా మహిళలకు, 4 వేల మంది మగవారికి ఆత్మీయ విందు నందించి, మహిళలకు చీరను పంపిణీ చేశారు. మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు స్వయంగా మహిళలకు స్వాగతం పలుకుతూ , ఆత్మీయ విందులో వడ్డిస్తూ వారి బాగోగులు అడిగి తెలుసుకొన్నారు. మహిళలకు సముచిత స్థానం కలిస్తూ వారికి ఇబ్బందులు లేకుండా ప్రతి పథక లక్ష్యం వారికి పారదర్శకంగా అందించారన్నారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు చేసిన అభివృద్ధిని కొనియాడారు. సొంత ఖర్చులతో కమ్యూనిటీ భవనాలు, ఇళ్లు నిర్మిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య జెడ్పీటీసీ సభ్యులు కర్రి గౌరి సుభాషిణి, పోడూరి గోవర్ధన, ఆచంట ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, ఏపీ ఉమెన్ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు బొక్కా అరుణ, సర్పంచ్‌లు కోట సరోజనీ, దిరిశాల విజయలక్ష్మీ, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ పాల్గొన్నారు.

మాటను నిలుపుకోని చంద్రబాబు



డ్వాక్రా రుణమాఫీలో చంద్రబాబు మాట నిలుపుకోలేదు. పసుపు కుంకుమలతో మభ్య పెట్టడానికి ప్రయత్నించారు. సీఎం జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నాలుగు విడతల్లో డ్వాక్రా రుణమాఫీ జమ చేసి మహిళలకు అండగా నిలిచారు. మహిళలు అందరూ సీఎం జగన్‌కే మద్దతుగా ఉంటారు.

– బి.జ్యోతి, వనంపల్లి

మహిళా పక్షపాతి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి. ఐదేళ్లుగా మహిళలకు కావాల్సినవన్నీ చేస్తున్నారు. కష్టకాలంలో వడ్డీల పాలు కాకుండా పేద కుటుంబాలను ఆదుకున్నారు. అప్పులంటూ ప్రతిపక్ష నాయకుడు చేసే మోసాలను నమ్మి మోసపోవద్దు కష్ట కాలంలో ఆదుకున్న వారినే గుర్తుంచుకోవాలి

– సుజాత, మార్టేరు

వ్యాపారంతో వృద్ధి చెందాం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన వైఎస్సార్ ఆసరాతో వ్యాపారాలు చేసుకునే మహిళలు అభివృద్ధి చెందారు. సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. రుణమాఫీని పిల్లల చదువుకు వినియోగించుకున్నాం.

– అనురాధ, పెనుగొండ

యలమంచిలి వీఆర్వో సంఘ అధ్యక్షుడిగా గోటేటి



గోటేటి లక్ష్మీ నరసింహారావు

యలమంచిలి: యలమంచిలి మండల వీఆర్వోల సంఘ అధ్యక్షుడిగా యలమంచిలి వీఆర్వో గోటేటి లక్ష్మీ నరసింహారావు (బుజ్జి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేడపాడు గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన వీఆర్వోల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడిగా ఆకుల వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా ఉండ్రాజవరపు ప్రభాకరరావు సహాయ కార్యదర్శిగా గెడ్డం చిన సత్యనారాయణ కోశాధికారులుగా విప్పర్తి సురేష్, కొమరపాటి రమేష్ ఉపాధ్యక్షులుగా కొడవటి శ్రీరామమూర్తి, కేతా జయలక్ష్మి, ఇవ్వల పద్మశ్రీ, జడ్డు వెంకటరమణ, అల్లం నాగరాజులను ఎన్నుకున్నారు. సమావేశం అనంతరం నూతన పాలకవర్గ సభ్యులంతా తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

ప్రతి ఓటుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి



యలమంచిలి మండల బూత్ కన్వీనర్లతో వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: బూత్ కన్వీనర్లు పని చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయా పోలింగ్ బూత్ పరిధిలోని ప్రతీ ఓటరుపైనా ప్రత్యేక దృష్టి సారించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సూచించారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం పాలకొల్లు, యలమంచిలి మండలాల బూత్ కన్వీనర్ల సమావేశంలో గుడాల గోపి పాల్గొని పలు సూచనలు చేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పాలకొల్లులో వైఎస్సార్ సీపీని గెలిపించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని, దీనికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. ఆయా పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్ల జాబితాలను కన్వీనర్లకు అందజేశారు. ఈ జాబితాలో డోర్ నెంబర్ ఆధారంగా ఓటర్ల జాబితాలను ప్రత్యేకంగా తయారు చేయాలని గోపి సూచించారు. అలాగే గ్రామాంతరం ఓటర్లు, మరణించిన వారి ఓటర్లను కూడా ప్రత్యేక జాబితా రాసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలను ప్రతీ బూత్ కన్వీనర్ క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన కలిగి ఉండాలన్నారు. తనకు తెలియని ఓటరు జాబితాలో ఉంటే వాటి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ అండ్ అర్బన్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వనుం సత్యకళ్యాణి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, పాలకొల్లు మండల పార్టీ కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, యలమంచిలి మండల సచివాలయ కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏనుగుపల్లి చంద్రశేఖర్, అరట్లకట్ట, వాలమర్రు సొసైటీల త్రిసభ్య కమిటీ అధ్యక్షులు ముదునూరి సూర్యనారాయణరాజు, వేండ్ర సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అధికారాన్ని బాధ్యతగా స్వీకరించాలి



తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు, అధికారులు

యలమంచిలి: అధికారాన్ని బాధ్యతగా స్వీకరించి అర్హులకు సంక్షేమ పథకాలను అందజేయడంలో తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ నూరు శాతం విజయం సాధించారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా కృష్ణా జిల్లా అవనిగడ్డకు బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్‌ను స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుచ్చిరాజు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, కుల, ఆదాయ ధ్రువపత్రాలు ఇలా ప్రభుత్వ కార్యక్రమాలన్నీ సకాలంలో అర్హులకు అందజేయడంలో సునీల్ కుమార్ చూపించిన శ్రద్ధ అభినందనీయమన్నారు. ముఖ్యంగా రీ సర్వే విజయవంతం చేయడం ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, సర్పంచ్‌లు చిలుకూరి సుబ్బారావు, పాలంకి శ్రీనివాసరావు, కవురు గోపి, కామిశెట్టి సాయిబాబా, మద్దా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు ఏఎంసీ డైరెక్టర్లు గుర్రాల వెంకట్రావు, కల్యాణం గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



కవిటంలో పరీక్షలు నిర్వహిస్తున్న విష్ణు మెడికల్ కళాశాల సిబ్బంది

పోడూరు: ప్రతి ఒక్కరూ నిత్యం దంతాలు ఆరోగ్యంగా ఉండేలాగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి జి.పాల్ సుధీర్ అన్నారు. కవిటం అంతియోక్ చర్చ్ లో గురువారం విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పాల్ సుధీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంతాల సమస్యలను గుర్తిస్తే సకాలంలో దంత వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా దంత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. శిబిరంలో పాల్గొన్న 80 మంది రోగులకు విష్ణు దంత వైద్య శాల వైద్యులు దంత పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ జీవీ సుబ్బారావు, డాక్టర్ కేఎస్ చైతన్య రామ్, కేవీ శేఖర్, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ



జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించిన ఆలమూరు మహిళా జట్టు

పెనుమంట్ర: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గురువారం భీమవరంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఖోఖో మహిళా విభాగంలో ఆచంటకు ప్రథమ స్థానం లభించగా, కబడ్డీలో పురుషుల జట్టు ద్వితీయస్థానం లభించినట్లు పెనుమంట్ర ఎంపీడీఓ పి.పద్మజ తెలిపారు. జిల్లా స్థాయిలో మహిళా విభాగం ఖోఖోలో తాడేపల్లిగూడెం, ఆచంట జట్ల మధ్య జరిగిన పోటీల్లో 0.14 పాయింట్లతో ఆచంట జట్టు విజయం సాధించిందని, కబడ్డీలో ఆచంట, ఉండి పురుష జట్ల మధ్య జరిగిన పోటీలలో 5.13 పాయింట్లతో ఉండికి ప్రథమ స్థానం లభించగా, ఆచంట నియోజకవర్గం వడలి జట్టు ద్వితీయస్థానం నిలిచినట్లు ఆమె తెలిపారు. ఖోఖోలో ఆలమూరులో వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన బి.అనుష్కదుర్గ, నాగలక్ష్మి, కీర్తిలు విశేష ప్రతిభ కనబర్చి జట్టు విజయానికి కారకులయ్యారని టీం కెప్టెన్ పీఈటీ సుజాత తెలిపారు. ఈ పోటీల్లో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కర్రి కృష్ణారెడ్డి, మార్టేరు బాలికోన్నత పాఠశాల పీఈటీ పడాల శ్రీనివాసరెడ్డి సారథ్యం వహించారని ఆమె తెలిపారు.

నేటి నుంచి ఉల్లంపర్రులో మెగా సైన్స్ ఫెయిర్

పాలకొల్లు అర్బన్: స్థానిక ఉల్లంపర్రు మాంటిస్సోరీ స్కూల్ ఆవరణలో శుక్రవారం నుంచి ఆదివారం వరకూ మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ సచివాలయ కన్వీనర్, స్కూల్ అడ్మినిస్ట్రేటర్ ఎంఎస్ వాసు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 650 మంది విద్యార్థులు తయారు చేసిన 558 ప్రాజెక్టులతో ఒక కిలోమీటరు పొడవులో వీటిని సందర్శకులు తిలకించడం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం ఏర్పాటు చేసిన ఈ మెగా సైన్స్‌ఫెయిర్‌ను ప్రతి ఒక్కరూ తిలకించాలని కోరారు.

పేదలకు, పెత్తందారులకు మధ్య పోటీ



తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో వెలగలవారిపాలెం లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు మధ్య పోటీ జరుగుతోందని మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం సాయంత్రం పెనుమంట్ర మండలం వెలగలవారిపాలెం, పాలమూరు, మాముడూరు గ్రామాల్లో లబ్ధిదారులకు ఇండ్ల స్థల పట్టాలను అందజేసారు. ఈసందర్భంగా పాలమూరు గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ పాలమూరు గ్రామంలో అభివృద్ధికి అడ్డుతగులుతూ ప్రభుత్వంపై నిందలు వేయడం ద్వారా సమస్యలు సృష్టిస్తున్నారన్నారు. ఈసందర్భంగా వెలగలవారిపాలెం గ్రామంలో 28 మందికి తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో పాలమూరులో 21 మందికి, మామూడూరులో 17 మందికి ఇళ్ల స్థల పట్టాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఘంటా ప్రసాద్, ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వీరవల్లి తాతాజీ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాసంశెట్టి కిరణ్, పాలమూరు, మాముడూరు గ్రామసర్పంచ్‌లు కాకర రాజేశ్వరరావు, గూడూరి దేవేంద్రుడు, సొసైటీ అధ్యక్షుడు కలిదిండి సుబ్రహ్మణ్యరాజు, దాట్ల చంటిరాజు పాల్గొన్నారు.

వెల్డింగ్ వర్కర్లకు స్థలాల పరిశీలన

పెనుగొండ: వెల్డింగ్ వర్కర్లకు వారి చేతి వృత్తులు కొనసాగించేందుకు స్థలాలను కేటాయించడానికి ఆచంటలో గురువారం మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు,

రహదారి నిర్మాణానికి ఆదేశాలు

ఆచంట పంచాయతీ పరిధిలోని పెనుమంచిలి ఇసుక గరువులో రహదారి ఇబ్బందులు పడుతున్నామని మహిళలు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు విజ్ఞప్తి చేయడంతో గురువారం పరిశీలించి రహదారి పనులు ప్రారంభించాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

నరసాపురం: స్థానిక మున్సిపాలిటీలో 11 నుంచి 27 వరకూ వార్డులకు సంబంధించి వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఉదయం 9.30 గంటలకు మిషన్ హైస్కూల్‌రోడ్డులోని హైవే గార్డెన్స్ వద్ద ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

ఎంపీడీఓ వెంకటేశ్వరరావుకు సత్కారం



ఎంపీడీవో వెంకటేశ్వరరావును అభినందిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: ఒత్తిళ్లను అధిగమించి పనిచేయడమే ప్రభుత్వ ఉద్యోగుల లక్ష్యమని తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు అన్నారు. పాలకొల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసిన సంగాని వెంకటేశ్వరరావు కోనసీమ జిల్లా ఆత్రేయపురం బదిలీ అయిన సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్, సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో వీడ్కోలు సత్కార సభ నిర్వహించారు. పంచాయతీరాజ్ ఏఈ కె సామ్యూల్, ఎంఈఓ ఆర్ఎన్‌వీఎస్ గంగాధరశర్మ, గుమ్మళ్ల వీరాస్వామి, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, ఏఓ కె.గోవిందరాజులు, ఈవో పీఆర్‌డీ కె.మాణిక్య వైభవతి తదితరులు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు సేవలను కొనియాడారు.

అనుమానాస్పద వ్యక్తుల అరెస్ట్

పాలకొల్లు సెంట్రల్: పట్టణ శివారు నరసాపురం రోడ్డులో అయ్యప్పస్వామి ఆలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు గురువారం పట్టణ సీఐ కె.మంగాదేవి తెలిపారు. ఈ సందర్భంలో ఇద్దరు వ్యక్తులను విచారణ చేయగా వారు రాజమండ్రికి చెందిన పోతుమూడి సత్తిబాబు, గుత్తుల నవీన్‌కుమార్‌లుగా గుర్తించారు. పాలకొల్లు మండలం పూలపల్లి, అనకాపల్లిలో యలమంచిలి గ్రామంలో నేరాలు చేసినట్లు తేలిందన్నారు. వారి నుంచి 12 కాసులు బంగారం, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి విలువ సుమారు రూ. 5 లక్షలు ఉంటుందన్నారు.